
# నేస్తమా...! ఏడిపించకే...నన్నిలా!

## సి.హెచ్. సంపత్ కుమార్

'చీకటి తెరలు తొలిగే వేళ
నిదురమత్తులో కనులు తెరిస్తే ఎదురుగా
నెలవంక పెదాలపై గోదారి గల గల సవ్వడిలా
నవ్వుతూ.. ఊసులతో నన్ను ఊరించే అందమైన రాక్షసి.. ఎక్కడున్నావ్?'

డిసెంబర్ ముప్పై ఒకటి. 2004. డైరీ చివరిపేజీలో నోట్ చేసుకుంటున్నాను. గోడమీద గడియారం పన్నెండు గంటలకు పదినిముషాలు తక్కువ చూపుతోంది.

'' ఏరా! కనీసం ఈ రోజైనా మాతో వుండవచ్చు కదరా. ఈ రాత్రి మేమందరం ఎంజాయ్ చేస్తుంటే నీవొక్కడివే ఒంటరిగా నీ గదిలో



న్యూయియర్ సెలబ్రేట్ చేసుకుంటున్నావా? లేక నీ కలల రాణితో కబుర్లు చెబుతున్నావా?'' సెల్‌ఫోన్‌లో పలకరించాడు జీవన్.

''ఎందుకో నాకు రావాలనిపించడం లేదు. అయినా ఎప్పుడూ ఉండే తంతేకదా. అందుకని ఈ సారి..'' ఆగాను.

''ఆ చెప్పరా! ఈసారి మందు బ్రాండు మార్చుదామా!'' ఆతృతగా అడిగాడు జీవన్.

''మనం ఈ రోజు పండగ చేసుకుంటూ తాగి తందనాలాడీ ఖర్చు చేసే మొత్తాన్ని చలిలో గజగజ వణుకుతున్న కునుకులేని బీదవారికి, ఫుట్‌పాత్‌లనే పడక మంచాలుగా మార్చుకుని దోమలతో నరక యాతన పడుతున్న వారికి బ్లాంకెట్లు, స్వెట్టర్లు, బెడ్‌షీట్లు కొని పంచుదాం. వారిమధ్య ఈ న్యూయియర్ వేడుకను సంతృప్తిగా జరుపుకుందాం. ఏమంటారు?'' అడిగాను ప్యాడ్‌మీద ఉన్న డైరీని టేబుల్ మీద పెడుతూ.

''ఎందుకు మామ! ఈ రోజుకూడా వేదాంతం మాట్లాడతావ్? చరిత్ర చదువుకోలేదా! మహాభారతం చూడలేదా. దాన ధర్మాలు చేసిన కర్ణుడికి ఏం మిగిలింది. పాత పీచు తప్ప. నీతి నిజాయితీని నమ్ముకున్న హరిశ్చంద్రుడికి ఏం ఉద్యోగం లభించింది'' తాగిన మత్తులో సత్యం పిచ్చిగా వాగుతున్నాడు. పక్కనే ఉన్న జీవన్ సత్యంను వారిస్తున్నాడు. సెల్‌ఫోన్‌లో మాటలు స్పష్టంగా వినబడుతున్నాయ్.

''సారీరా! మీరు కానీయండి'' లైన్ కట్ చేసాను.

పన్నెండు గంటలకు రెండు నిముషాలు తక్కువగా వుంది. కరెంటు పోయింది. గదంతా చీకటి అలుముకుంది. గదిలో క్యాండిల్ కోసం వెదుకుతున్నాను. రెండు నిముషాలనంతరం సరిగ్గా పన్నెండు గంటలకు కరెంటుతో పాటు అరుపులు.. కేకలు. ఆనందాల హోరు. జనసముద్రంలో కెరటాల ధ్వనిలా కిటికీ తలుపులు తెరిచాను. చల్లగాలి రయ్యిన మొఖానికి తాకుతూ. నూతన సంవత్సర శుభాకాంక్షలు చెబుతున్నట్టుగా వుంది.

రోడ్డుమీద జనాలు 'హ్యాపీ న్యూ ఇయర్' అంటూ ఆనందంగా పరిగెడుతున్నారు. కొందరు యువకులు మోటార్‌బైక్‌లపై విన్యాసాలు చేస్తూ రయ్యిన దూసుకెళ్తున్నారు.

ఆ సమయంలో రోడ్డుకి అవతల ఫుట్‌పాత్‌లమీద చలికి వణుకుతూ, దోమలను చంపుకుంటూ ముడుచుకుని కూర్చున్నాడో వ్యక్తి.

ఎవరితను.. ఎముకలు కొరికే చలిలో నరకాన్ని అనుభవిస్తూ ఒంటరిగా వున్నాడు. జీవితం ఇంత భయంకరంగా వుంటుందా. హృదయాంతరాలలో చిన్న జాలి ఆ వ్యక్తిపై. వెంటనే గదిలోకి వెళ్లి పాత దుప్పటిని తీసుకుని మెట్లుదిగి తన వైపు నడిచాడు.

'కోటానుకోట్ల జీవరాశులలో మానవ జన్మ ఉదాత్తమైనది. సృష్టికర్త మన ద్వారా ఈ ప్రపంచానికి ఏదో అందించాలనే, చెప్పాలనే ఉద్దేశ్యంతో ఈ పుడమి మీదకు పంపుతాడు ఒక మహాత్ముడు. బుద్ధుడు, జీసస్, ప్రవక్త.. మథర్ థెరిసా.. అలా వచ్చినవారే. మనిషి పుట్టినందుకు గర్వపడాలి. మానవత్వంతో మరో మనిషికి సహాయపడాలి' నాన్న నాతోచెప్పిన మాటలు నా చెవిలో రింగవుతూనే వున్నాయి.

నా చొక్కా జేబులో సెల్ పలకరిస్తోంది. ఆ శబ్దాన్ని విన్న వ్యక్తి ఒక్కసారిగా నా వైపు భయంగా, అనుమానంగా చూసాడు.

''ఇది తీసుకుని కప్పుకోండి'' అనుమానంగా చూస్తున్న తనకి అందిస్తూ చెప్పాను.

సంశయిస్తూనే ఆ దుప్పటి తీసుకుని కళ్ళతోనే కృతజ్ఞతలు తెలిపాడు.

బాగా పెరిగిన జుట్టు చుట్టలు కట్టుకుంది. ముఖాన్ని కమ్మేసిన గడ్డం, మాసిన బట్టలు, చిక్కిన శరీరం. కళ్ళలో ఏదో కోల్పోయాననే బాధ తాలూకు చేదు జ్ఞాపకం. కనిపిస్తున్నా పరిశీలనగానే చూస్తే...

అతన్ని చూస్తే పిచ్చివాడిలా అనిపించడం లేదు

''మనం ఈ రోజు పండగ చేసుకుంటూ తాగి తందనాలాడీ ఖర్చు చేసే మొత్తాన్ని చలిలో గజగజ వణుకుతున్న కునుకులేని బీదవారికి, ఫుట్‌పాత్‌లనే పడక మంచాలుగా మార్చుకుని దోమలతో నరక యాతన పడుతున్నవారికి బ్లాంకెట్లు, స్వెట్టర్లు, బెడ్‌షీట్లు కొని పంచుదాం. వారిమధ్య ఈ న్యూయియర్ వేడుకను సంతృప్తిగా జరుపుకుందాం ఏమంటారు?''

నాకు.కావాలనే ఈ లోకం అతనికి 'పిచ్చోడు'గా బిరుదునిచ్చిందనిపిస్తుంది.

''ఆకలిగా వుంది, తినడానికి ఏదైనా పెడతారా సాబ్'' మొదటి మాట నన్ను నమ్ముతూ అడిగాడు.

''ఆ! సరే రండి!'' నా గదికి పిలిచాను. తను నా వెనకాలే వచ్చి మెట్ల దగ్గరే ఆగిపోయాడు.

''..లోపలికి రండి'' పిలిచాను.

రాత్రి తినగా మిగిలివున్న అన్నం ఇచ్చేశాను.

''కర్రి నయ్యే సాబ్'' పాలథీన్ కవర్‌లో వేసుకుంటూ అడిగాడు.

''ఒక్కనిముషం.. అంటూ సీసాలో వున్న ఆవకాయ పచ్చడిని స్పూన్‌తో తీసి కవర్‌లో వేసాను.

కవరు తీసుకుని వెళ్లిపోయాడతను.

* * *

జనవరి ఒకటి. ఫస్ట్ డే ఆఫ్ ద న్యూయియర్. కళాశాల ఆవరణం అంతా సందడిగా, పండగ వాతావరణాన్ని తలపిస్తుంది. అమ్మాయిలందరు అందమైన సీతాకోక చిలుకల్లా తయారై రంగురంగుల పరదాలను వదులుకుంటూ.. నవ్వులు పువ్వులు రువ్వుకుంటూ న్యూ యియర్ గ్రీటింగ్స్ చెప్పుకుంటున్నారు.

బండి పార్క్ చేసి స్టాఫ్ రూం వైపు వెళ్తున్నాను. సెల్ పలకరించింది.

''హలో!'' సెల్‌ను చేతిలోకి తీసుకుంటూ అన్నాను.

''విష్ యూ ఎ హ్యాపీ న్యూయియర్'' చెప్పింది గలగల నవ్వుతూ.

''హాజ్ ద సేమ్. విషస్ టూ యూ.

ఎవరూ'' అడిగాను అప్రమత్తంగా.

''నవ్వు!'' పారే సెలయేరు గలగల నవ్వడిలా.

''బాగుంది'' అసంకల్పంగా అనేసాను.

''నేనింకా బాగుంటాను''చెప్పింది తను.

'అయితే?''

''నువ్వేం మగాడివయ్యా బాబు! ఎవరైనా సరే అందమైన ఆడపిల్ల కనిపిస్తే, పలకరిస్తే చాలు అల్లుకుపోదామనుకునే మగాళ్ళను చూశాను గాని.. నీవేంటి ఓ ఆడపిల్ల స్వచ్ఛమైన పిల్ల మాట్లాడుతుంటే అలా క్లోజ్ ఎన్‌కౌంటర్ ప్రోగ్రాంలా మాట్లాడుతున్నావ్?'' చెబుతూంది తను.

నవ్వుతూ ''సరే చెప్పండి. ఇంతకీ మీ పేరు''

''అందమైన ఆడపిల్లని'' చెప్పింది తను.

''అది సరే. మీ పేరు ఊరు వగైరా'' అడిగాను.

''అవసరమంటారా?'' మళ్లీ నవ్వుతూ.

''..చూడండి మేడం..ముందుగా ఫోన్చేసింది మీరు. చెప్పండి నాకు క్లాస్‌కు టైం అవుతోంది'' అసహనంగా అన్నాను.

''...అయితే సరే మళ్లీ కలుద్దాం'' లైన్ కట్ చేస్తూ చెప్పింది.

ఎవరీ అమ్మాయి.. నన్నెందుకిలా ఆటపట్టిస్తోంది. పైగా తెలిసిన అమ్మాయి గొంతుకలా లేదు. రకరకాల ఆలోచనలు నాలో. వెంటనే రిసీవింగ్ కాల్స్‌లో నెంబర్ చూసి డయల్ చేసాను.

''హల్లో!''

''ఆ చెప్పండి'' అవతలి గొంతు సుమారుగా నలభై సంవత్సరాలుండవచ్చు ఆ వ్యక్తిది.

''సార్! ఇంతకు ముందు ఈ నెంబర్ నుండి నాకో ఫోన్‌కాల్ వచ్చింది. ఆ అమ్మాయి ఎవరో కాస్త చెప్పండి ప్లీజ్'' అడిగాను.

''సార్ ఇది రైల్వే స్టేషనండి. ఆ అమ్మాయిని నేను చూడలేదండీ'' చెప్పి లైన్ కట్ చేశాడు.

* * *

మధ్యాహ్నం! లంచ్‌బాక్స్ ఓపెన్ చేస్తుండగా మళ్ళీ సెల్ పలకరించింది.

''ఏంటీసార్! ఈ రోజు తెగ ఫోన్‌కాల్స్ వస్తున్నాయి. చాలా కంగారుగా వున్నారు'' అడిగాడు కొలీగ్ వెంకట్.

''నథింగ్. బట్ న్యూయియర్ కదా అందుకని'' బయటకు నడుస్తూ చెప్పాను.

''హలో! చెప్పండి''

''ఆ ఆ నెంబర్‌కి కాల్ చేశారు కదా'' గలగల నవ్వుతూ అడుగుతోంది తను.

''అవును చేశాను'' తన మాటలు పూర్తికాకుండానే చెప్పాను.

''సార్! మీకు కొరియర్'' చెప్పాడు అటెండర్ తిరుపతి.

''ఒక్కనిముషం! తనతో మాట్లాడుతూనే సంతకం చేసి పార్శిల్ తీసుకున్నాను.

''విప్పండి!'' చెబుతోంది తను.
'' ఏంటిది! దీన్ని?'' అడిగాను.
''అదేనయ్యా! బడిపంతులు''
''అది నీకెలా తెలుసు'' అడిగాను.
'మళ్లీ నవ్వు' లైన్ కట్ అయింది.
రిసీవింగ్ కాల్స్‌లో నెంబర్ చూశాను. వరంగల్ కోడ్‌తో వుంది. వెంటనే కాల్ చేశాను. ఆ నెంబర్‌కి ఎంగేజ్ వస్తోంది. చాలాసార్లు ప్రయత్నించాను. నో రెస్పాన్స్.
పార్శిల్‌ని తెరిచాను. అందమైన గ్రీటింగ్ కార్డ్. నెమలి పింఛం, ఆకులు, పూలతో సహజంగా తయారు చేసింది. అద్భుతంగా వుందా గ్రీటింగ్ కార్డు. దానితోపాటు పసుపురంగు కాగితంలో తన మునివేళ్ళతో ఊపిరిపోసుకున్న చిన్నపిల్లలాంటి అందమైన అక్షరాలు అందంగా మెరుస్తున్నాయి. న్యూయియర్ గ్రీటింగ్ చెబుతూ, అందమైన కవి. పేరు ఊరు లేదు. ఇంత అందంగా రాసిందంటే ఖచ్చితంగా అందమైన మనసున్న అమ్మాయే అయ్యుంటుంది.
మరి నన్నెందుకు ఎంచుకుంది. ఎవరు తను. ఎక్కడుంటుంది. మనస్సులో రకరకాల ఆలోచనలు.
''హల్లో రచయితగారూ! ఎవరీ అమ్మాయి. ఎక్కడుంటుంది. నన్నెందుకిలా ఆట పట్టిస్తుంది అనుకుంటున్నారా. అవును కదూ. ఇక మిమ్మల్ని ఏడిపించడం, ఆటపట్టించడం ఇష్టం లేక చెబుతున్నాను.. నా పేరు స్వాతి. అందంగా వుంటానట. అందరు అంటూంటారు. చదువు ఎం ఎ సైకాలజీ, ఎంసీజే. ఒక ప్రముఖ ఆంగ్లపత్రికలో కాలమిస్టుగా పనిచేస్తూ, సమయం చిక్కినప్పుడల్లా సెమినార్లకి, సాహితి కార్యక్రమాలకు వెళుతుంటాను. నేను మిమ్మల్ని మొదటిసారిగా చూసింది మాత్రం రవీంద్రభారతి ఆడిటోరియంలో. మీరు ఓ సెమినార్లో మాట్లాడుతుండగా చూసాను. మీ మాటలు, మీ సంస్కారం, అంతకుమించి మీకు స్త్రీలపట్ల, పేద ప్రజల పట్ల ఉన్న గౌరవం.. నన్ను కట్టిపడేశాయి. ఇలా నేను మిమ్మల్ని చాలా సందర్భాలలో చూశాను. అప్పుడు మీ సెల్ నెంబర్, మీ వ్యక్తిగత వివరాలు సేకరించాను''చెబుతోంది తను.
''అన్నట్టు రచయితగారు.. మీతో మాట్లాడింది మాత్రం ఇప్పుడే సుమా!''
గత మూడు సంవత్సరాలుగా నా మది గదిలో రూపు దిద్దుకుంటోన్న నా కలల స్వప్నం. చీకటి తెరలు తొలిగేవేళ, నిదుర మత్తులో కనిపించే నా నేస్తం. అందమైన రాక్షసి. ఎందుకో దగ్గరతనం. ఆ నవ్వు ఇంతకుముందే విన్నట్టుగా ఆ అల్లరి మాటలు. సంస్కారం గల ఆ మాటల పాటలు తనని నేనెందుకు కలవకూడదు.. అనే నిర్ణయానికి వచ్చేలా చేసాయి.
''హలో!'' పలకరించింది తను.
'' ఆ చెప్పండీ.. వింటున్నాను''
''రేపు సాయంత్రం బిర్లాటెంపుల్ దగ్గర కలుసుకుందాం. మీకు వీలుంటేనే. ఎందుకంటే నేను ఓ ఆర్టికల్‌ని ప్రిపేర్ చేస్తున్నాను. దానికి కొంత సమాచారం మీనుండి సేకరిద్దామని''
''అలాగేనండీ!'' ఫోన్ కట్ చేసాను. వెంటనే నా బాల్యమిత్రుడు చారికి ఫోన్ చేసాను.
'' ఎప్పుడు కలుస్తానంది'' అడిగాడు.
చెప్పాను.
''సరే! నీవు ఊహించుకుంటున్న మెరుపుతీగ తనే అయితే, అల్లుకుపోదువుగాని'' చెప్పాడు చారి.

* * *

రాత్రి తొమ్మిది గంటలు.
వంట కార్యక్రమం పూర్తిచేసుకుని పుస్తకాలు ముందేసుకుని కూర్చుని నోట్స్ తయారు చేస్తున్నాను.
''సాబ్.. ఆకలిగా వుంది ఏదైనా పెడతారా?'' అదే గొంతు. అదే మాట. తలుపు తీసాను. ఎదురుగా అతడే.
''నేను మీతో మాట్లాడాలి'' అన్నం కూర అతడికి అందిస్తూ అన్నాడు.

''హల్లో రచయితగారూ! ఎవరీ అమ్మాయి. ఎక్కడుంటుంది. నన్నెందుకిలా ఆట పట్టిస్తుంది అనుకుంటున్నారా. అవును కదూ. ఇక మిమ్మల్ని ఏడిపించడం, ఆటపట్టించడం ఇష్టం లేక చెబుతున్నాను.. నా పేరు స్వాతి. అందంగా వుంటానట. అందరు అంటూంటారు. చదువు ఎం.ఎ సైకాలజీ, ఎంసీజే. ఒక ప్రముఖ ఆంగ్లపత్రికలో కాలమిస్టుగా పనిచేస్తూ, సమయం చిక్కినప్పుడల్లా సెమినార్లకి, సాహితీ కార్యక్రమాలకు వెళుతుంటాను.

''....''
''చెప్పండి'' అన్నట్టుగా చూసాడతను.
''మిమ్మల్ని చూస్తే పిచ్చివాడిలా అనిపించడం లేదు. బాగా చదువుకున్న వారిలా కనిపిస్తున్నారు. మరి ఎందుకిలా?'' అడిగాను.
''.....''
మౌనం నిశ్శబ్దంగా నవ్వుకుంది మా ఇద్దరి నడుమ నిలబడి. నేనతడిని అడిగిన ప్రశ్నను విని.
''ప్రేమ.. అవును ద బ్లడి ప్రేమ'' చెప్పడం ప్రారంభించాడు.
''సాబ్ నేనొక ఎంబిఏ గ్రాడ్యుయేట్‌ని. ఫైనల్ సెమిస్టర్ పరీక్షలు రాస్తున్నప్పుడు..ప్రేమ, నా క్లాస్‌మేట్. 'ప్రేమిస్తున్నాను. నీవు కాదంటే చచ్చిపోతాను. దయచేసి పిచ్చిదాన్ని చేయకు' అంటూ నా వెంటపడింది. సున్నితంగా తిరస్కరించాను. తను అన్నంత పని చేసింది. ఆత్మహత్య ప్రయత్నం చేసింది. అందరూ నన్ను దూషించారు. నా చుట్టూవున్న సమాజం నన్నొక దోషిని చేసి తన ప్రేమను బలవంతంగా అంగీకరించేలా చేసింది. ఫలితంగా తనతో బ్రతుకు పయనం మొదలయ్యింది. ఆరునెలలు క్యాంటీన్ కబుర్లు, కాలక్షేపం సాయంత్రాలు.. సినిమాలు.. సిటీలో వున్న అన్ని పార్కులు, అన్నీ.. బలాదూర్‌గా తిరగడం. నేను చదువుకోవాలంటే తను మాత్రం చస్తానని బెదిరించేది. పేద కుటుంబం నుంచి వచ్చిన వాన్ని తన నాన్న సంపాదించే డాలర్ కట్టల ముందు నా రూపాయి జీవితం.. నోరు మూసుకుంది. ఫలితంగా కెరియర్ పక్కన పడింది. జీవితం గాడితప్పింది. చివరికి ఓ రోజు.. తన వెడ్డింగ్ కార్డును నా చేతిలో పెడుతూ.. 'రేపే నా పెళ్ళి. అబ్బాయి అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్. నాన్నగారు చూసిన సంబంధం. పెళ్ళవగానే తనతోపాటు అమెరికా పయనం. ఇన్నాళ్ళకు నా కలల్ని పండించుకునే మగాడు దొరికాడు. దయచేసి నీవు మా పెళ్లికి రావద్దు..' ఒక్కొక్క మాటనే నవ్వుతూ చెబుతోంది. ఉబికి వస్తున్న ఆవేశాన్ని కంట్రోల్ చేసుకుంటూ 'మరి నన్నెందుకిలా తయారు చేసావు?' అడిగాను.
'జస్ట్ టైంపాస్. ఏ బకరాగాడు దొరుకుతాడా ఈ సమయాన్ని ఎంజాయ్ చేయటానికి అనుకున్నాను. నువ్వు దొరికావ్. వల విసిరాను. కాదన్నావ్. చివరగా 'ఆత్మహత్య' చిన్న డ్రామా ప్లే చేశాను. ఈజీగా నా ఒళ్లో పడ్డావ్ అంతే' తెరలు తెరలుగా నవ్వుతూ చెప్పింది తను.
''రాక్షసి నన్నెందుకు మోసం చేశావ్? నా భవిష్యత్‌ని ఎందుకు పాడు చేశావ్'' అంటూ కోపంతో ఊగిపోతూ తన గొంతు పట్టుకున్నాను.
నామీద విచిత్రమైన కేసుపెట్టింది. ఫలితంగా ఎన్నో గాయాలు. పరువుగా బ్రతికే అమ్మా, నాన్న ఈ గాయం చేసిన విచిత్ర గేయం వినలేక ఆత్మహత్య చేసుకున్నారు. చెల్లి దూరంగా వెళ్లిపోయింది. సమాజం నన్ను 'పిచ్చోడి'లా సత్కరించింది. ఫలితంగా ఈ ఆకారం. విచిత్ర రూపం. సుదీర్ఘ ప్రయాణం.. ఎప్పుడు ముగుస్తుందో తెలియదు. సాగుతూనే వుందిలా'' శూన్యం లోకి చూస్తూ వేదాంతిలా నవ్వాడు చెప్పడం పూర్తయ్యాక.
అతడి కళ్ళలోంచి నీ[illegible] కూడా రావడం లేదు.
''నిజంగా నీవు తప్[illegible] చేశావని భావిస్తున్నావా?'' అడిగాను అతడు చె[illegible]డం పూర్తయ్యాక.
''లేదు సాబ్!''
''మరి అలాంటప[illegible]పు ఎందుకిలా తయారయ్యావ్. తను చేసి[illegible] గాయాన్ని తలుచుకుంటూ పిచ్చివాడిలా మారి[illegible]యావ్. రెండురోజులు తన కాలక్షేపం కోసం మాట్లాడుకుని వదిలేసే ఈ సమాజానికి భయపడి ఒక వ్యక్తిత్వం లేని అనాకారి అయిన ఆడపిల్లకోసం ఆలోచిస్తూ.. భయంగా ఈ జీవితాన్ని ఇలా ముందు నడిపిస్తున్నావ్?''
''మరేం చేయమంటారు సాబ్'' నా మాటలకు అడ్డుపడుతూ అసహనంగా అడిగాడు.
''మారమంటాను. నీకు నచ్చిన జీవితంలోకి. తను నిన్ను చూసి ఈర్ష్య పడేలా జీవితాంతం నిన్ను వదులుకున్నందుకు కుమిలిపోయేలా.. ఏ సమాజం ఏ జనం నిన్ను పిచ్చివాణ్నిగా చేసి ముద్రవేసి దూరంగా తరుముతోందో ఆ సమాజం చేతనే.. ఏ జనం నిన్ను చూసి పిచ్చిగా నవ్వుకుంటున్నారో.. ఆ జనం చేతనే చప్పట్లు కొట్టి ఆహ్వానించేలా. ఆ




## ఐస్ టీ

టీని వేడిగానే తాగాలని ఎవరు చెప్పారు? చల్లగా కూడా తాగచ్చు. ఇంకా చెప్పాలంటే ఐసుముక్కలేసుకుని కూడా తాగచ్చు. అదే ఇప్పటి ఫ్యాషను. ఐస్ వేసుకుని తాగే టీని ఐస్ టీ అంటారు. దీనికి ఒక టీ బ్యాగ్, 100 మిల్లీలీటర్ల హాట్ వాటరు, 20 మిల్లీలీటర్ల సుగర్ సిరప్, 10 ఎం.ఎల్ లెమన్ జ్యూస్. హాట్‌వాటర్‌లో టీబ్యాగ్‌ను వుంచి, అందులో సుగర్ సిరప్, లెమన్ జ్యూస్ వేయాలి. కొద్దిసేపు వున్న తరువాత పగులగొట్టిన ఐసు ముక్కలను గ్లాసులో వేసుకుని తాగితే హాట్ టీ కన్నా కిక్కిస్తుంది!

సమాజం చేతనే
గొప్పవ్యక్తిగా గుర్తించబడేలా!''

'' ఈ జీవితానికి అలవాటు పడ్డ నాకు.. సాధ్యమంటారా సాబ్!'' మరోసారి నా మాటలకు అడ్డు తగులుతూ అడిగాడు.

''ఖచ్చితంగా సాధ్యమంటాను. ఈ మానవ జన్మ చాలా గొప్పది. భగవంతుడు ప్రసాదించిన గొప్ప వరం. మనం అనుకున్నట్టుగా బ్రతకడానికి.. మన ఆలోచనల మయం. ఈ సృష్టిలో మరే ప్రాణికి లేని వరం మనకు ప్రసాదించడం. నూరు సంవత్సరాల నీ అందమైన ఉజ్వల భవిష్యత్తుగల జీవితాన్ని ఓ అనాకారి అయిన వ్యక్తిత్వం లేని ఆడపిల్లకోసం.. నీ జీవితాన్ని చీకటి చాపలో చుట్టేసుకోవడం, నిన్ను నీవే దూరంగా విసిరి పారేసుకోవటం నిజంగా మూర్ఖత్వమే అవుతుంది.

పడితే నవ్వే.. ఈ లోకం.. పరిగెడితే.. చప్పట్లు కొడుతుంది''నేను మాట్లాడుతూనే వున్నాను.

నీలో నీవే నిశ్శబ్దంగా దుఃఖించడం, నీలాంటి మేధావికి, యువకునికి తగదు. నీవు మారాలి. మారి తీరాలి'' నేను మాట్లాడుతూనే వున్నాను.

''సాబ్.. వెళ్తాను'' మెట్లు దిగుతూ నాతోచెప్పాడు. నా మాటలు తనని బాధపెట్టాయేమో అనుకున్నాను. తెలవారి అతడు పడుకునే స్థలం ఖాళీగా కనిపించింది. 'ఛ! అనవసరంగా బాధపెట్టానా?' డైరీలో నోట్ చేసుకున్నాను.

* * *

సాయంకాలం! నింగి శాంతిమంత్రాన్ని జపిస్తున్న రుషిలా వుంది. నేను, చారి బిర్లాటెంపుల్ దగ్గర ఎదురు చూస్తున్నాము తను వస్తుందని.

నా గుండె చప్పట్లు నాకే వినిపిస్తున్నాయి. '' ఇంతకీ తనని ఎలా గుర్తుపడతావ్?''చారి అడిగాడు.

సెల్ మోగింది. తనే అయివుంటుంది. చారితో చెబుతూ–

''హల్లో! ఎక్కడున్నారూ!'' అడిగాను సెల్‌లో.

''మీ ఎదురుగా వున్న ఎస్టీడీ బాక్స్‌లో'' చెప్పింది నవ్వుతూ.

తన మోముపై పడుతున్న ముంగురులను సవరించుకుంటూ మాట్లాడుతోంది. చేతిలో పుష్పాల గుత్తితో.. పింక్ చుడిదార్‌లో అందంగా చెక్కిన శిల్పంలా వుంది. మూడు సంవత్సరాలుగా నా కలలో కనిపించే నా మెరుపుతీగ. అందమైన నేస్తం. నా ముందు ప్రత్యక్షమైంది. మాటలు రావటం లేదు. నా మనసులో ఏదో అలజడి.

వాలు కళ్ళను టపటప చప్పుడు చేస్తూ ''హాయ్ నా పేరు స్వాతి. పదండి ఆ మెట్లమీద కూర్చుని మాట్లాడుకుందాం'' తనని తాను పరిచయం చేసుకుంటూ అంది.

గుడిగంట కొట్టారెవరో.. మా అడుగులు ముందుకు సాగుతున్నాయి. తను నా వెనకాలే అడుగులో అడుగు వేస్తూ.

కబుర్లు.. కాలక్షేపమాటలు పూర్తయ్యాక ''మీ అమ్మానాన్న ఎక్కడుంటారూ?'' అడిగాడు చారి.

''...కాలం తనలో కలిపేసుకుంది నన్ను అనాథను చేస్తూ'' తన కళ్ళలో సన్నటి నీటిపొర.

* * *

వారం రోజులు గడిచాయి. రకరకాల ఆలోచనలు నాలో. స్వాతిని పెళ్లి చేసుకుంటే నా మూడు సంవత్సరాల ఊహల ప్రపంచంలో ప్రతిబింబించిన తనని నా జీవిత భాగస్వామిగా.. ఒక నిర్ణయానికి వచ్చాను.

''హలో స్వాతిగారు! నేను'' చెప్పాను సెల్‌ఫోన్‌లో.

''దయచేసి గారు. మీరు అనకండి'' చొరవగా మాట్లాడుతోంది తను.


'' ఓకే. నేను మీతో ఓ ముఖ్యవిషయం మాట్లాడాలి. ఎక్కడ కలుద్దాం'' అడిగాను.

''రేపు సాయంకాలం ఆరుగంటలకి. మనం బుద్ధుడి ముంగిట్లో కలుస్తాం. సరేనా''చెప్పి లైన్ కట్ చేసింది.

* * *

''హుస్సేన్ సాగర్ కట్టమీద.. బుద్ధుడి ముంగిట్లో సిమెంటు బెంచిమీద కూర్చొని నా మనసులోని మాటలను మూడు సంవత్సరాల కలల కహానీని చెప్పాను.

సాగర్ జలాలపై వీస్తున్న చల్లగాలులు.. తన ముంగురులతో గుసగుసలాడుతున్నాయి. ''మీకు.. ఇష్టమైతే నేను మిమ్మల్ని వివాహం చేసుకుందామనుకుంటున్నాను. నా చిన్నతనంలోనే అమ్మను పోగొట్టుకున్నాను. అస్తమా వ్యాధితో నాన్నగారు నన్ను ఒంటరిని చేసి దేవుడి ఒడిలోకి జారిపోయారు. అక్షరాలను నమ్ముకున్నవాణ్ణి. లక్షలు లేని పేద సరస్వతీ పుత్రుణ్ణి, ఉన్నంతలో ఆనందంగా బ్రతకటం, రేపటి కోసం కొంచెం పొదుపు చేయడం. ఉన్నదాంట్లోనుంచి నలుగురికి సహాయం చేయడం అలవాటు చేసుకున్నవాణ్ణి. మీ సమాధానం ఏదైనా సరే''చెప్పాను.



''ముహూర్తాలు పెట్టించండి'' నా మాటలకు సమాధానంగా చెప్పింది తను.

ప్రపంచాన్ని జయించిన అలెగ్జాండర్ ఎంత ఆనందాన్ని పొందాడో తెలియదుగాని నాలో మాత్రం ప్రపంచాన్ని జయించినంత ఆనందంగా వుంది.

* * *

కాలం తన ఖాతాలో మరో ఆరునెలలను జమచేసుకుంది. ఆదివారం తను వంట చేస్తోంది. వాలు కుర్చీలో కూర్చొని పేపర్ చదువుకుంటున్నాను. ఆకుపచ్చని చీర అందాలలోంచి తీగలాంటి సన్నని నడుము దగ్గర నా చూపులు ముడిపడి పోయాయి. చదువుతున్న పేపర్‌ను పక్కన పడేసి.. గట్టిగా కౌగిలించుకున్నాను.

''అబ్బా! వదలండీ! వంటచేయాలి'' అడ్డు తగులుతూ అంది తను.

''కావాలి. ప్లీజ్'' పెదాలపై నా పెదాలతో సుతారంగా చుంబిస్తూ అన్నాను. వారిస్తూనే శృతి కలుపుతోంది.

''....''

గాలి భారంగా బరువైన జ్ఞాపకాలను మోసుకెళ్తున్నట్టుగా వుంది.

అకస్మాత్తుగా ''అబ్బా! నెప్పి'' కుప్పకూలిపోయింది తను.

* * *

'' ఇంతకుముందెప్పుడైనా ఇలా నొప్పి వచ్చిందా?'' హాస్పిటల్‌లో జాయిన్ చేసిన తర్వాత డాక్టర్ గారు అన్ని పరీక్షలు చేసిన అనంతరం అడిగిన మొదటి ప్రశ్న.

''లేదు డాక్టర్''చెప్పాను.

''పెద్దగా భయపడాల్సిన అవసరం లేదు. కాని..'' ఆగారు డాక్టరు గారు.

''చెప్పండి సార్! ఏమయింది నా స్వాతికి!'' నన్ను నేనే కంట్రోల్ చేసుకుంటూ అడిగాను.

''మెదడులో చిన్న కణితి. ట్వంటీఫోర్ అవర్స్‌లో ఆపరేషన్ చేయాలి'' ఎమౌంటు చెబుతూ ఆగారు డాక్టరుగారు.

ఇవేవీ తెలియనట్టుగా ఐసియులో నిద్రపోతోంది తను.

''అలాగే డాక్టర్..''చెప్పి బయటకు నడిచాను. ఉన్న డబ్బంతా పరీక్షలకే సరిపోయింది. చేతిలో, బ్యాంకులో కలిపి పదివేలు కూడా లేవు. ఎలా! నా స్వాతి, నా ఊపిరిని రక్షించుకోవడం ఎలా? తెలిసిన వాళ్ళందరికి, స్నేహితులనిపించుకున్న వాళ్ళందరికీ ఫోన్ చేశాను. కొందరు ఉన్నఫళంగా అంతమొత్తం దొరకటం కష్టమన్నారు. ఇంకొందరేమో నెంబర్ చూసి కట్ చేశారు. చారికి ఫోన్ చేశాను. వాడు తన దగ్గర వున్న ఇరవైవేలు తీసుకుని వస్తానన్నాడు. క్యాంటిన్‌వైపు నడిచాను.

''నోట్ల కట్టలకే తప్ప మానవత్వానికి చోటులేని ఆధునిక ప్రపంచంలో బ్రతుకుతున్న ఆధునిక కర్ణుడా! చూసావా.. ఈ లోకం తీరు'' మదిలో రకరకాల ఆలోచనలు.

చారి వచ్చారు. తనతో ఫోన్‌లో జరిగిన విషయాలు మిత్రులు చేసిన గాయాలు చెప్పాను. రెండు టీలు తీసుకుని తాగుతూ వుండగా, క్యాంటిన్ ముందున్న దారిలో ఎంతో వేగంతో ముందుకెళ్లిన కారు. అంతే వేగంతో మా ముందుకు వచ్చి ఆగింది. కారు డోర్ తీసాడు డ్రైవర్. అందులో నుంచి సూటు బూటు వేసుకున్న ఓ వ్యక్తి దిగాడు. నీట్‌గా చేసుకున్న షేవింగ్.. రంగుతేలిన మోము. అందంగా ఉన్నాడా యువకుడు ఆ సూటులో.

నా దగ్గరికి వచ్చి ''నమస్తే సాబ్!'' అన్నాడు వినయంగా నా ముందు నిలబడి.

ఈ మాట ఎక్కడో విన్నట్టుగా వుంది. గుర్తుకు రావటం లేదు. ''మీరూ!'' జ్ఞాపకం తెచ్చుకునే ప్రయత్నం చేస్తూ.

''అవును సాబ్! థర్టిఫస్టు డిసెంబర్.. రెండువేల నాలుగు.. పాలథీన్ కవర్.. అన్నం ప్లస్ ఆవకాయ పచ్చడి.. కలగలిస్తే.. ఓ పిచ్చివాడు'' చెప్పాడు.

'' ఓ మీరా! మరి?''

''అవును సాబ్. ఆ రోజు మీరు చెప్పిన మాటలు నా పిచ్చి జీవితాన్ని పూర్తిగా మార్చేసాయి. ఫలితంగా ఈ జీవితం. అమెరికాలో మార్కెటింగ్ రంగంలో పనిచేస్తున్నాను.

'' ఇక్కడ మీరూ!'' అడిగాడు.

చారి విషయం అంతా చెప్పాడు తనతో.

అంతా విన్న తను '' సాబ్! హైదరాబాద్ రావటం నిజంగా నా అదృష్టం. మీరు మరోలా అనుకోకపోతే ఆ ఎమౌంట్‌ని అరేంజ్ చేస్తాను. మీకు ఇష్టం లేకుంటే అప్పుగా అనుకోండి. దయచేసి ఈ నా చిన్న సహాయాన్ని మన్నించండి. నాకు జీవితాన్ని, దాని విలువను తెలియజేసి ఈరోజు నేను ఈ స్థితిలో వుండడానికి కారణం. దయచేసి కాదనకండి'' చెప్పి...

డ్రైవర్‌తో ఏదో చెప్పాడు. ఆపరేషన్ మొదలయింది. తను డబ్బులు అరేంజ్ చేసి అర్జెంట్ పనిమీద వెళుతున్నానని మేడంతో వారం రోజుల తర్వాత వస్తానని చెప్పి తన విజిటింగ్ కార్డ్‌ను చేతిలో ఉంచి వెళ్ళిపోయాడు.

* * *

కాలం తన ఖాతాలో మూడు నెలలను కలిపేసుకుంది.

'' ఏవండీ! ఓసారి నాకు ఆపరేషన్‌కు డబ్బులు ఇచ్చిన అన్నయ్యను చూడాలని వుందండి. అతనిప్పుడు కలకత్తాలో ఉన్నారని చెప్పారుగా ఓ సారి ఫోన్ చేయకూడదూ రమ్మని'' అడుగుతోంది స్వాతి.

''శుక్రవారమే ఫోన్ చేసాను. పని ఒత్తిడిలో బిజీగా ఉన్నారట. వీలు చూసుకుని వస్తానని చెప్పారు'' తనతో చెబుతూ వుండగా చారిని వెంటబెట్టుకు వచ్చాడు అతడు.

చారి వస్తూ ఆ వ్యక్తి గురించి చెప్పగానే చేతులు జోడించింది స్వాతి. అంతలోనే అతన్ని తేరిపారా చూస్తూ మీరు.. అడిగింది అనుమానంగా.

''అవునా! స్వాతి నేనే నీ పిచ్చి అన్నయ్య అరవిందును. ఆ రోజు ఓ పిచ్చిదాని ప్రేమకోసం, అమ్మ నాన్నని చంపుకున్న దౌర్భాగ్యుణ్ణి. సొంత చెల్లినే దూరం చేసుకున్న దురదృష్టవంతుణ్ణి. ఇదిగో ఈ మహానుభావుని దయతోనే మళ్లీ మనిషిగా మారాను''కన్నీళ్ళు రాలుతుండగా చెప్పాడు.

స్వాతి.. ''అన్నయ్యా!'' అంటూ దగ్గరికి తీసుకుంది. జరిగినదంతా చెబుతోంది స్వాతి తనతో.

దేవుడు చాలా గొప్పవాడు. కొన్ని బంధాలు ఎప్పుడు ఎక్కడ ఎలా కలపాలో అలాగే కలుపుతాడు. చారి నాతో అంటున్నాడు.

''అన్నట్టు నన్ను పిచ్చివాన్ని చేసిన అమ్మాయిని భర్త వదిలేసాడట.. అంతకన్నా మంచి సంబంధమొకటి దొరకటంతో.

తను ఇప్పుడు ఇండియాలోనే ఒంటరిగా పిచ్చిదానిలా పడి వుంటోందని'' అరవింద్ తన చెల్లితో చెబుతున్నాడు.




## కోల్డ్ కాఫీ

ఐసుముక్కలేసుకుని టీ తాగడం అనగానే ఆశ్చర్యపోయారు. కానీ కోల్డ్ కాఫీ గురించి చెబితే ఇంకా ఆశ్చర్యమేస్తుంది. దీనికూ్కడా కొన్ని పదార్థాలు అవసరం. 20 మిల్లీలీటర్ల మిల్ మెడ్, 20 ఎం ఎల్ కోల్డ్ మిల్క్, 10 గ్రాముల నెస్కేఫ్ పౌడర్, 20 ఎం ఎల్ బాయిలింగ్ వాటర్‌ను తీసుకోవాలి. మొదటగా హాట్ వాటర్‌లో కాఫీ పౌడర్‌ను వేసి బాగా మిక్స్ చేయాలి. అవి చల్లబడిన తరువాత మిల్క్ మిక్స్ వేసి కాసేపు ఫ్రిజ్‌లో వుంచి తాగితే అద్భుతంగా వుంటుంది. ఒకసారి చేసి చూడండి అందులో మజా ఏంటో మీకే తెలుస్తుంది.